ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 19 | జూలై | 2025 | పేజీలు: 6



# జ్వాలతో విద్యార్థినిలలో ఆత్మ స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపుదల



## బాలికలు ఆకతాయిల ఆటకట్టించాలి


- విద్యార్థినిలకు రక్షణగా నిలవనున్న ఆపరేషన్ జ్వాల
- విద్యార్థినిల స్వీయ రక్షణలో ఆపరేషన్ జ్వాల కీలకపాత్ర
- విద్యార్థినిలకు ఉపయోగపడేలా కరాటే శిక్షణలు
- జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విడతలవారీగా శిక్షణ
- "ఆపరేషన్ జ్వాల"ను లాంఛనంగా ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్

6



## ఆగని విద్యార్థినీల ఆందోళన..

కీచక ఉపాధ్యాయుడిని బదిలీపై ఆగ్రహం




2



## డ్రగ్స్ కలకలం

- జిమ్‌లో డ్రగ్స్, స్టెరాయిడ్స్ స్వాధీనం
- జిమ్‌కు వస్తున్న వారికి స్టెరాయిడ్స్ అందజేస్తున్న యజమానిపై కేసు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్‌జీవన్ రెడ్డి




2

## అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలి

- మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారాయి
- శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

3

- జిమ్‌లో డ్రగ్స్, స్టెరాయిడ్స్ స్వాధీనం
- డ్రగ్స్ తీసుకుంటూ జిమ్‌కు వస్తున్న వారికి స్టెరాయిడ్స్ అంద జేస్తున్న యజమాని పై కేసు
- 20 ఎంఎల్ డ్రగ్, 36 స్టెరాయి డ్స్ టాబ్లెట్స్, మూడు డ్రగ్ ఇంజక్షన్లు స్వాధీనం
- పోలీస్, రెవెన్యూ, మున్సిపాలి టీల సమక్షంలో లయన్ ఫిట్నెస్ జిమ్ సీజ్
- మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ రద్దు
- చట్ట వ్యతిరేకంగా కార్యకలా పాలు నిర్వహించే వ్యాపారస్తు ల పై కఠిన చర్యలు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి

# డ్రగ్స్ కలకలం







**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 18( ప్రజాజ్యోతి ):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ జిమ్ పై పోలీసులు దాడి చేసి డ్రగ్స్, స్టె రాయిడ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ తీసుకుంటూ జింక్ వస్తున్న వారికి స్టెరాయిడ్స్ అందిస్తున్న ఆర్జీం యజమానిపై కేసు నమోదు చేసినట్లు అదిలాబాద్ డిఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ జిమ్ లో 20 ఎంఎల్ డ్రగ్, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్స్, 3 డ్ర గ్ ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. చట్ట విరుద్ధంగా డ్రగ్స్, స్టెరా యి డ్స్ వినియోగిస్తున్న జీమ్ పై ఆ ర్డీఓ కు సీజ్ చేయాలని సిఫా ర్సు చేయగా ఆయన ఆదిలా బాద్ ఆర్డిఓ జిమ్ ను సీజ్ చే స్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీల శాఖ ల సమక్షంలో లయన్ ఫిట్నెస్ జిమ్ ను సీజ్ చేసినట్లు ఆయ న వివరించారు.మునిసిపాలిటీ సైతం జిమ్ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసినట్లు చెప్పారు. చట్టవ్యతి రేకంగా కార్యకలాపాలు నిర్వ హించే వ్యాపారస్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ యన ఈ సందర్భంగా హెచ్చ రించారు. నిందితుడు షేక్ ఆ దిల్ లయన్ ఫిట్నెస్ జిమ్ ను నిర్వహిస్తున్నాడని ఆయనను అరెస్టు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పా ల్పడుతున్న వ్యాపారుల పై కఠి న చర్యలు తీసుకుంటామని ఆ దిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆదిలాబాద్ పట్టణం లోని నడి బొడ్డున వినాయక చౌక్ ప్రాం తం లో లయన్ జిమ్ నిర్వాహ కుడు, నిందితుడు అయిన షేక్ ఆదిల్ చట్టవ్యతిరేకంగా డ్రగ్స్ ను తీసుకుంటూ, స్టెరాయిడ్స్ ను జిమ్ము వచ్చే వారికి అంద జేస్తున్నాడనే అభియోగంతో 1 టౌన్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, గురువారం జిమ్‌పై విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా సం ఘటన స్థలంలో 20 ఎంఎల్ ఏ ఎంపి ఇంజక్షన్ బాటిల్, మూడు ఇంజక్షన్లు, 36 స్టెరాయిడ్స్ టాబ్లెట్లు లభించాయని, వాటి ని స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. సర్జరీకి వాడే డ్రగ్ 3 ఇం జె క్షన్లు లభ్యం, స్టెరాయిడ్ టా బ్లెట్లను జిమ్‌కు వచ్చే వారికి అందజేసి వారి అనారోగ్యాల బారిన పడే విధంగా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్ప డుతున్నందుకు అతనిపై ఆది లాబాద్ ఒకటో ఒకటైన పోలీస్ స్టేషన్ లో 334/25 అండర్ సె క్షన్ 125 బిఎన్ ఎస్ 27 (బి)(ఐఐ) డిసిఎ యాక్ట్ తో కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా వ్యాపారస్తులు అసాంఘిక కా ర్యకలా పాలకు పాల్పడుతున్న ఎడల వారి ట్రేడ్ లైసెన్స్ ను ర ద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంఘటన లో ఆర్డిఓ కి జిమ్ సీజ్ చేయడం కోసం సిఫార్సు చేయగా ఆర్డీవో అనుమతితో శుక్రవారం రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారుల సమక్షంలో లయన్ జిమ్ ను సీజ్ చేయడం జరిగిం దని తెలిపారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, జిమ్ నిర్వా హకులు ఇచ్చే ఎలాంటి టాబ్లె ట్లను ఇంజక్షన్లను వాడకుండా పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. వ్యాపా రాలలో అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస రావు, మున్సిపల్ అధికారులు, వన్‌టౌన్ ఇన్స్పె క్టర్ బి సునీల్ కుమార్, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.


స్వాధీనం పరుచుకున్న డ్రగ్స్ స్టెరాయిడ్స్ ఇంజక్షన్స్

## ఆగని విద్యార్థినీల ఆందోళన..

### కీచక ఉపాధ్యాయుడిని బదిలీపై విద్యార్థినీల ఆగ్రహం
### పోలీస్ పహారీల నడుమ సాగుతున్న బోధనలు
### మామూలుగానే తీసుకుంటున్న అధికారయంత్రాంగం

**చెన్నూరు, జూలై 18(ప్రజాజ్యోతి):** విద్యాబోధనలు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కీచకుడిగా మారి విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంపై కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆందోళనలు ఉధృతం అవుతున్నాయి. విద్యార్థినీల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్న తీరును రోడ్డుపైకి వచ్చి భాధిత విద్యార్థినీలు గోడు వెళ్ళబోసుకున్నా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకుండా అతడిని బదిలీ చేయడంపై విద్యార్థినీలు మరోసారి రోడ్డుపైకి వచ్చి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని కొందరు అధికారులే రక్షిస్తున్నారని, తమ పట్ల అట్టి ఉపాద్యాయుడు వ్యవహరించిన తీరుపై గొంతు చించుకొని గోడు వెళ్ళబోసుకున్నా అధికారులు మాములుగానే తీసుకుంటున్నట్లు విద్యార్థినీలు ఆరోపిస్తున్నారు. ఇటీవలే అట్టి ఉపాధ్యాయుడి భార్య పాఠశాల ఆవరణలోకి వచ్చి తమ పట్ల దాడికి ప్రయత్నించినా అధికారులు ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మూడో కంటికి తెలియకుండా ఆమెని అక్కడి నుండి పంపించివేశారని విద్యార్థినీలు పేర్కొంటుండగా సంఘటనా స్థలానికి అధికారులు, పోలీసులు చేరుకొని విద్యార్థినీలను పాఠశాలలోకి తిరిగి పంపివేశారు. తీవ్ర ఆగ్రహజ్వాలాలు రాగులుతుండగా, పాఠశాలలో బోధనలు పోలీస్ పహారీల నడుమ సాగుతున్నాయి. ఈ విషయమై టీటీడీవో జనార్ధన్ ను వివరణ కోరగా, ఆందోళన సాగుతున్న మాట వాస్తవమే కానీ విద్యార్థినీల పట్ల ఉపాధ్యాయుడి భార్య దాడికి యత్నించిన విషయం పాఠశాల ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకురాలేదని, విద్యార్థినీలు చేసిన ఆరోపణలపై ప్రస్తుతం పాఠశాలలో విచారణ జరుగుతుందని, విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని టీటీడీవో జనార్ధన్ తెలిపారు.




## ఆత్రం సుగుణక్కని సన్మానించిన రమేష్ బత్తుల

**ఆదిలాబాద్ టౌన్, జూలై 18( ప్రజాజ్యోతి ):** ఇటీవలే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉప అధ్యక్షు రాలుగా ఆత్రం సుగుణక్క ను నియమించిన సందర్భంగా టి పిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల వారి నివాసంలో సుగుణ క్కను కలి సి శాలువతో సత్కరించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నాయకులకు పార్టీ ఉన్నత ప దవులను ఇస్తుంది అనడానికి సుగుణక్క ఉదాహరణ అని, రానున్న రోజుల్లో సుగుణక్క ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొడ్డు నవీన్, భీ మ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ తదితరులు పా ల్గొన్నారు.



## 23న విద్యాసంస్థల బం ద్‌ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్న మొల్ల కిరణ్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 18( ప్రజాజ్యోతి ):** విద్యారంగ పరిరక్షణ కోసం బలో పేతం కోసం కార్పొరేట్ వి ద్యావ్యాపారానికి వ్యతిరేకంగా జూలై 23న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను నిర్వహించ నున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉ పాధ్యక్షులు అన్నమొల్ల కిరణ్ అన్నారు. బాసెట్టి మాధవ రావు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వామపక్ష విద్యార్థి సంఘాల స మావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతి రేక విధానాలను నిరసిస్తూ ఈ బంద్ ను చేపడుతున్నట్లు తెలి పారు. విద్యా వ్యాపారానికి కార్పొరేటీకరణకు కాషాయకరణ ను అను మతించేలా తీసుకు వ చ్చిన జాతీయ నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చే యాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఫీరెగ్యులేషన్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రైవే టు కార్పొరేట్ విద్యాసంస్థ ల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీ సుకురావాలని అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ, డిఈ ఓ లెక్చరర్ పోస్టులను వెం టనే భర్తీ చేయాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా చెల్లించకుండా పెండింగ్‌లో ఉ న్న స్కాలర్షిప్ ఫీజు రీ యింబ ర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీ లను,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బడ్జెట్ ను వెంటనే విడుదల చే యాలని డిమాండ్ చేశారు. ప్ర భుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సౌకర్యాలను కల్పిం చాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30% నిధులను కేంద్రప్రభుత్వం 10% నిధులను బడ్జెట్ లలో కేటాయించాలని, ప్రభుత్వ వి ద్యను బలోపేతం చేయాలనే డిమాండ్ ల సాధన కోసం చే పడుతున్న బంద్ ను విద్యార్థు లు, విద్యా సంస్థల యజమా నులు, తల్లిదండ్రులు, మేధావు లు జయప్రదం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో ఏఐఎ స్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్, పిడిఎస్‌యు జిల్లా కా ర్యదర్శి మడావి గణేష్, నాయ కులు మారుతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొట్నాక్ సక్కు, నాయకులు ప్రశాంత్ తది త రులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలి

- మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారాయి
- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 18( ప్రజాజ్యోతి ):** జిల్లాలో మహిళల సమగ్ర అభివృద్ధికి మహిళా సంఘాలు ప్రధానమైన వేదికగా మారా యని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అతిథులను మహిళా సంఘాల సభ్యులు పూల మొక్కలు అందిస్తూ ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో 12,043 మహిళా సంఘాలు పనిచేస్తు న్నాయని, వీటిలో 1,39,361 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. నిర్మల్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 4,986 మహిళా సంఘాల ద్వారా 57,908 మంది సభ్యులు ఆర్థిక, సామాజిక అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నారని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 816 సంఘాలకు రూ.74.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలోని 282 సంఘాలకు రూ.27.86 కోట్ల రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అంతేగాక, గత సంవత్సరానికి సంబంధించి 29,676 మహిళా సంఘాలకు రూ.34.28 కోట్ల వడ్డీ లేని రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు, కుట్టు మిషన్ల ద్వారా యూనిఫామ్ తయారీ వంటి కార్యక్ర మాల్లో మహిళా సంఘాలు చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. మహిళా సంఘాల కోసం రెండు సోలార్ ప్లాంట్లకు మంజూరైన రూ.3 కోట్ల నిధుల వివరాలు వెల్లడించారు. అనంతరం 24 మంది లబ్ధిదారులకు రూ.16.97 లక్షల విలువైన చెక్కులను, మరో 10 లక్షల విలువైన ప్రమాద భీమా చెక్కును శాసనసభ్యులు, అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ ప్రగతిని సాధించిన మహిళా సంఘాల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. మహిళా సభ్యులు తమ అభివృద్ధి పయనాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు మహిళా సాధికారతపై ప్రదర్శనలు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఇన్‌చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, అధికారులు, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## వసతి గృహ విద్యార్థులకు

# క్రీడలు, మెరుగైన విద్యను అందించాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 18( ప్రజాజ్యోతి ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ఆశ్రమ పాఠశాలల విద్యార్థు లకు మెరుగైన విద్య నందించాలని ఐటిడిఏ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యా యులను ఆదేశించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఉట్నూర్ మండలంలోని స్థానిక ఉట్నూర్ ఆశ్రమ పాఠశాల (క్రీడలు)ను పిఓ సందర్శించారు. విద్యార్థు లకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడు తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మె నూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాల ని సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతి లో విద్యాబోధన చేయాలనీ అన్నారు. వర్షాల నేపథ్యంలో దో మల వలన వ్యాపించేడెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్ర బలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువ కుండా నిత్యం పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టో ర్ రూమ్, తాగునీరు, మరుగు దొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిరంతరం క్రీడలు నిర్వహిస్తు ఉండాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## ఏసీబీ దాడులు

# రెండ్ హ్యాండెడ్‌గా బుక్కైన ఇద్దరు అధికారులు





**బెల్లంపల్లి, జూలై 18(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో శుక్రవారం రోజున ఏసీబీ అధికారులు ఒకేసారి రెండు చోట్ల నిర్వహించిన దాడుల్లో ఇద్దరు అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడడం కలకలం రేపింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కార్మిక శాఖ అధికారి రామ్మోహన్ రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కాడు. అదే రోజున బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్యను ఓ మహిళ వద్ద నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# గోడకూలి ఇరువురి మృతి



**చెన్నూరు, జూలై 18 (ప్రజాజ్యోతి):** కోటపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గోడకూలి గ్రామానికి చెందిన రెడ్డి మధునయ్య, శేగం తిరుపతి అనే ఇద్దరు కూలీలు మృతి చెందారు. పనకంటి శ్రీనివాస్ కు చెందిన పాత ఇళ్ళు కూల్చివేస్తున్న క్రమంలో అక్కడే కూలీ పని పనులు చేస్తున్న మధునయ్య, తిరుపతిలపై ప్రమాదవశాత్తు ఇంటి గోడ పడింది. అది గమనించిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఇరువురిని 108 అంబులెన్సులో చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఓకే రోజు రెండు కుటుంబాల పెద్ద దిక్కులు కోల్పోవడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్సై రాజేందర్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఐ.టి.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారిణి ని, ఉద్యోగులను వెంటనే బది లీ చేయాలి

**ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 18 (ప్రజాజ్యోతి ):** గిరిజనులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఐటిడిఏ ప్రాజె క్ట్ అధికారిని కుష్బూ గుప్తాను, ఐటిడి లో దీర్ఘ కాలంగా వి ధులు నిర్వర్తిస్తూ అవకతవకలకు పాల్పడుతున్న ఉద్యోగు లను వెంటనే వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్ చేశారు. ఆదివాసుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అర్హత కలిగిన నిరుద్యోగ సిఆర్ టి.ల నియామకాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహ రించిన ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణిని ప్రభుత్వం వెంటనే బదిలీ చేయాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి డిమాండ్ చేశారు. సిఆర్‌టిల నియామకాల విష యంలో జరుగుతున్న అవకత వకల గురించి ప్రశ్నించిన ఆది వాసి సంఘాల నాయకులతో నిర్లక్ష్యంగా, బెదిరింపు ధోరణిలో మాట్లాడటం, సిఆర్‌టిల నియామకాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరించటం తగదన్నారు. సిఆర్‌టిని యామకాల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటికే ఎవరికైనా నియామక ఆదేశాలు జారీచేసి ఉంటే వాటిని వెంటనే రద్దు చేయాలని, అన్ని అర్హతలు కలిగిన నిరుద్యోగ అ భ్యర్థులను మాత్రమే సిఆర్‌టిలు గా నియమించాలని, ఐటిడిఏ కార్యాలయంలో దీర్ఘకా లంగా విధులు నిర్వర్తిస్తూ అవ కతవకలకు పాల్పడుతున్న ఉద్యోగులను వెంటనే వేరే ప్రాం తాలకు బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల ఆందోళనలను తీవ్రత రం చేయాల్సివస్తుందని ఆయ న హెచ్చరించారు.

# నిర్లక్ష్యమైన డ్రైవింగుపై చర్యలు తప్పవు: ఎస్ఐ సుబ్బారావు



**చెన్నూరు, జూలై 18(ప్రజాజ్యోతి):** ప్రజా శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెన్నూరు ఎస్సై సుబ్బారావు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న కారణంగానే అనేక ప్రమాదాలు సంభవించి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, అలాంటి ప్రమాదలను నివారించడానికే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రతీ ఒక్కరూ భాద్యతగా రోడ్డు నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, రోడ్డుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మద్యం సేవించి వాహనం నడిపేవారెవరైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై సుబ్బారావు హెచ్చరించారు.

# ఏజెన్సీ బంద్‌కు సీపీఎం మద్దతు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 18( ప్రజాజ్యోతి):** ఆదివాసులకు ఉరితాడుగా మారిన జీవో 49 నీ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 21 న ఆదివాసీ సంఘాలు తల పె ట్టిన ఏజెన్సీ బంద్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఆదిలాబాద్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిం చింది. ఆదివాసి గిరిజనుల ఉ ద్యమానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందని, సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శ నాల మల్లేష్ ఒక ప్రకటనలో తె లియజేశారు. కేంద్ర ప్రభుత్వం కనుసైగతో రాష్ట్ర ప్రభుత్వం తీ సుకొచ్చిన జీవో 49 నీ వెంటనే రద్దు చేయాలనీ అయన కోరా రు. కొమురం భీమ్ కన్జర్వేష న్ కారిడార్ పేరిట ఆసిఫాబా ద్ జిల్లాలో 339 గ్రామాల ఆది వాసీ ప్రజలు తమ ఊరికి, భూ ములకు దూరం అయ్యేలా కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్నాయని, రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్, 1/70 పీసాచట్టా లను ఉల్లంగిస్తూ ఈ జీవోను ఇ చ్చారని మండి పడ్డారు. ఆది వాసులను తరిమి వేశాక తద నంతరం అడవిని ,అడవిలోని ఖనిజ, సహాజ వనరులను అ దానీ ,అంబానీ లాంటి బడా కా ర్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలో భాగమే టైగర్ కారిడార్ అని అయన అన్నారు.అడవి నే నమ్ముకొని బ్రతుకుతున్న ఆ దివాసుల పట్ల ఇంతటి కఠిన నిర్ణయాలు తీసుకోవడం స మంజసం కాదని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 18( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్అన్నా రు. ఆదిలాబాద్ లోని గాంధీన గర్ ప్రభుత్వ పాఠశాలలో మ హా రాష్ట్ర బ్యాంకు ఉద్యోగి స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్కులు, బ్యాగులు, పెన్నుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్ను లను, బ్యాగులను అందజేశారు. పాఠశాలలో నెలకొన్న సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. విద్యార్థు లు మంచిగా చదివి పాఠశాలకు పేరు తీసుకు రావాలని ఆ కాంక్షించారు. ప్రభుత్వ పాఠశా లలు బలోపేతం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కా ర్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు బిజెపి నాయకులు అశోక్ రెడ్డి సాయి ముకుంద తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలు సృష్టించేలా సోషల్ మీడియా పోస్టులు

- వ్యక్తి పై కేసు నమోదు
- టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు
- ఇరు వర్గాలను మధ్య గొడవల కు దారి తీసేలా సోషల్ మీడి యా పోస్టులు
- నిందితునికి పై కేసు నమోదు, సెల్ ఫోన్ స్వాధీనం
- వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు జాగ్ర త్తలు పాటించాలి



**ఆదిలాబాద్ టౌన్, జూలై 18( ప్రజాజ్యోతి ):** ఇరు వర్గాల మధ్య, గ్రూపుల మధ్య రెచ్చగొట్టేలా శాంతిభద్రతల సమస్యలను తీసుకు వచ్చేలా సోషల్ మీడియాలో వాట్సాప్‌ల ద్వారా పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీ సుకుంటామని, చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర రావు తెలియ జేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని నిందితుడు పద్మా వార్ రాకేష్ పట్టణంలో శాంతి భద్రతల సమస్యలను తీసుకు వచ్చేలా ఇది వర్గాల విద్వేషాలు రెచ్చగొట్టేలా అసత్యాన్ని ప్రచారం చేస్తూ పోస్టులను పెట్టి న నేపథ్యంలో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. నింది తుని ఫోన్ స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేయగా అతని మొ బైల్ ఫోన్ లో ఇరు వర్గాల మధ్య రెచ్చగొట్టేలా పోస్టులుల భ్యమైనట్లు తెలిపారు. ప్రజల అశాంతికి, భద్రతకు భంగం కలిగించేలా శాంతిభద్రతల సమస్యలు తీసుకువచ్చేలా ఉన్న వారి పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అసత్యాల ప్రచారం, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులను తయా రు చేసి వాటిని సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేసిన వారిపై, వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయ బడతాయని తెలిపారు. గ్రూపుల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య, వర్గాల మధ్య రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై జిల్లా పోలీసు యంత్రాం గం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ఎల్లవేళలా గమనిస్తూ చట్ట వ్యతిరేక కార్య కలాపాలు లను నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులను న మోదు చేస్తామని హెచ్చరించారు.

# బంద్‌కు ప్రతీఒక్కరూ సహకరించాలి

## కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రం సమర్పించిన ఆదివాసిలు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 18( ప్రజాజ్యోతి ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదివాసి చట్టాలను, హక్కుల ను, జీవోలను ఉల్లంఘిస్తూ అ క్రమంగా తీసుకువచ్చిన జిఓ నం 49 ని వెంటనే రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న (సోమవారం) ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్‌కు ఆ దివాసి హక్కుల పోరాట సమి తి (తుడుం దెబ్బ) ఆదివాసి సంఘాలు పిలుపు నిచ్చారు. అందులో భాగంగా శుక్రవారం ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షాకి,ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ కి, ఆదిలాబాద్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజనల్ మేనేజర్ అదిలాబాద్ రేంజ్ కి, శ్రీనివాస్ రెడ్డి డీఈవో అదిలాబాద్ కి,డిఐఓ గణేష్ రా థోడ్ కి కలిసి తుడుం దెబ్బ నా యకులు మెమోరాండం సమ ర్పించారు. ఈ నెల 21న జరిగే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్‌కు సహాయ, సహకారాలు అందించి, పూర్తిస్థాయి బంద్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పుర్క బాపురావు ఉమ్మడి జిల్లా సమన్వయకర్త, పంద్రం జైవంతరావు అదిలా బాద్ జిల్లా గౌరవాధ్యక్షులు, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం గణపతి డివిజన్ ఉపాధ్యక్షులు, మెస్రం కేశవ్ మండల అధ్యక్షులు, ఆదిలాబాద్ రూరల్ సిదం సోనేరావు ఆదివాసీ నాయకులు ఉట్నూర్, పేందూర్ త్రిమూర్తి ఉట్నూరు మండల అధ్యక్షులు తుడుం దెబ్బ, దుర్వజుగాధి రావు రైతు సంఘం మండల అధ్యక్షులు ఇంద్రవెల్లి, పుస్నక నాగరావ్ రైతు సంఘం ఉపా ధ్యక్షులు ఇంద్రవెల్లి, మడావి రాము అదిలాబాద్ రూరల్ మం డలం ఆదివాసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలక్ష్మి పండగ

## పట్టు వస్త్రాలు ఓడిబియ్యం ఊరేగింపు
## పాల్గొన్న ఎమ్మెల్యే బీజేఎల్పి
## నేత మహేశ్వర్ రెడ్డి, రితీష్ రాథోడ్





**ఖానాపూర్, జూలై 18( ప్రజా జ్యోతి ):** ప్రతి ఏటా ఆషాడ మాసంలో పొలిమేర దేవత అమ్మవారు శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి పండగ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది తిమ్మాపూర్ విడిసి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో శివాజీ నగర్ లో గల అమ్మవారికి శాంతినగర్ నుండి పట్టు వస్త్రాలు ఓడుబియ్యం పోతరాజుల నృత్యాలతో పాటు పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొ నగా అమ్మ వారి పూనకాలతో ఆలయం వరకు ఊరేగింపు సాగి తెలంగాణ సాంప్రదాయ సిద్ధంగా పట్టు వస్త్రాలు ఓడిబియ్యంన్ని పోత రాజుల ప్రత్యేక పూజలతో అర్పించి భక్తులు మొక్కు తీర్చుకున్నారు .

ఖానాపూంలో జరిగిన మహాలక్ష్మి అమ్మవారి పండగకు నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రితిష్ రాథోడ్‌లు విచ్చేసి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు స్థానిక విడిసి అధ్యక్షులు బిసి రాజన్న కార్యదర్శి ద్యావతి రాజేశ్వర్ కరిపే శ్రీనివాస్ ఆలయ కమిటీ బక్క శెట్టి లక్ష్మణ్ కారింగుల రాములు గోడ పురం సందీప్ బక్క శెట్టి శ్రీనివాస్ బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్ అంకం మహేందర్ కీర్తి మనోజ్ కుమార్ ఉపేందర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ బాలసంకుల రాజేందర్ పాల్గొన్నారు. పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని భక్తులు కోరుకున్నారు. ఆలయ అర్చకులు పిస్పాటి రేవంత్ శర్మతో పూజలు నిర్వహించి అమ్మవారి ప్రత్యేక అలంకరణ దర్శనాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు.



# ఆదివాసుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి





## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 18( ప్రజాజ్యోతి ):** ఆదివాసుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆ దిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పే ర్కొన్నారు. సాత్నాల, జైనథ్, బేల మండలాల్లో ప్రధాన మంత్రి జన్ మన్ నిధుల నుంచి మల్టీ పర్పస్ సెక్టార్లకు వారు భూమి పూజ చేశారు. పివిటి జీలు, కొలం ఆదివాసులతో ప్ర త్యేక సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి జన్ మన్ పథకం పై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. పివిటిజీల అభి వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ని ధులు విడుదల చేస్తు న్నప్పటి కీ స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లస్యం చేస్తున్నందుకు కొంత ఇ బ్బందిగా మారిందన్నారు. ప్ర ధానమంత్రి సడక్ యోజన కిం ద పివిటిజి గ్రామాలకు 66 కోట్ల రూపాయలతో 23 తారు రోడ్ల మంజూరు కావడం జరిగింద న్నారు. ఆదివాసుల్లో వెనుకబ డిన కొలం, తోటి కులస్తుల సర్వతోముఖాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయ కులు, బిజెపి నాయకులు సు భాష్, మహేష్, రాము, మహేం దర్, అశోక్, విజయ్, సన్నీ, కరుణాకర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, ముకుందరావు, రమేష్, దేవ న్న తదితరులు పాల్గొన్నారు.

# గోసపడుతున్న గార్డ్స్...

### సెక్యూరిటీ అధికారులను, టేకేదారుడినీ లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సూపర్వైజర్



**మందమర్రి , జూలై 18 ( ప్రజాజ్యోతి) :** మందమర్రి సింగరేణి ఏరియా సెక్యూరిటీ విభాగంలో ఒప్పంద ప్రతిపాదనలో మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ కొద్ది నెలల క్రితం నుంచి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ లకు విధులు కేటాయిస్తుంది. నలుబై మందికి పైగా మురళి మ్యాన్ పవర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స లలో అందరికి సమా నంగా డ్యూటీలు కేటాయించాల్సిన సూపర్వైజర్ కొందరికి మాత్రమే డ్యూటీలు కేటాయించడం కనిపిస్తుంది. నెలలు సంవత్సరాలు గడుస్తున్న డ్యూటీలు లేక గోసపడుతున్న మాజీ కార్మికుల వారసులైనా గార్డ్స ఇది ఏమిటి అని అడిగితే డ్యూటీలు పొందుతున్న వారు ల్యాండ్ లూసర్స్ అంటూ చెప్పడం తన కనుసన్నల్లో ఉండే వ్యక్తులకు ఎలాంటి ఆధారాలు లేకుండా తను చెప్పిన వారు ల్యాండ్ లూసర్స్ అని ప్రకటించడం వింత పోకడగా ఉందని కంటతడి పెడుతున్నారు డ్యూటీలు దక్కని గార్డ్స. భూ బాధితులుగా గుర్తించి సెక్యూరిటీ గార్డ్స విధులు కేటాయించడం తెలిసిందే. విధుల్లో చేరిన ల్యాండ్ లూసర్స్ కావచ్చు మాజీ కార్మికుల వారసులు కావచ్చు అందరినీ సమానంగా చూస్తూ సమానంగా డ్యూటీలు కేటాయించాల్సిన సూపర్వైజర్ బాధ్యత రహితంగా నడుచుకోవడం చర్యలు తీసుకో వాల్సిన అధికారులు మౌనం వహించడం గమనార్హం. 21o1 సూపర్వైజర్ ఉండాల్సిన నిబంధనలకు విరుద్ధంగా సూపర్వైజర్ నడుచ కోవడం కొందరు గార్డ్స లకు డ్యూటీలు కేటాయించడం కోసం తన చేతివాటం చూపిం చడం జరిగిందని గార్డ్స నుండి ఆరో పణలు ఉన్నాయి. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే సింగరేణి నినాదానికి మాకు సం బంధం లేదని ఏరియా సెక్యూరిటీ అధికారులను లెక్క చేయకుండ, అను భవం అవగాహన బాధ్యత లేని కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి బలైపోతున్నారు గార్డ్స. గార్డ్స మధ్య విబేధాలు ఏర్పడటం రోజుకు రోజుకు అవి తీవ్ర స్థాయికి చేరడం చూస్తూ టెండర్ పొందిన నాటి తేదీ నుండి నేటి వరకు కొందరికి డ్యూటీలు కేటాయించడం మిగిలిన వారికి జీవనాధారం లేకుండా చేయడంతో డ్యూటీల సమస్య కాస్త సామాజిక సమస్యగా మారుతున్నట్లు తెలుస్తోంది. ఏరియా అధికారి రవి అదేశాలతో గార్డ్స లకు న్యాయబద్ధంగా డ్యూటీలు ఇవ్వనున్నట్లు కాంట్రాక్టర్ గత శనివారం చార్ట్ ప్రకటించడం వెంటనే సూపర్వైజర్ డిలీట్ చేసి అర్ధరాత్రి మరో చార్ట్ ప్రకటన విడుదల చేయడం విశేషం. ఈ వారం కేకే 2 ఉపరితల గనిలో సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ నుండి చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడం ఆది మరువకముందే మరో ఘటనలో కేబుల్ అపహరణకు గురికావడం పై ఏరియాలో బాధ్యత లేక భద్రత లేకుండా పోయిందనీ కార్మికుల నుండి విమర్శలు ఉన్నాయి..

# ఇందిరా మహిళా శక్తి సంబురాలు పొడిగింపు

### ఈనెల 24 వరకు ఇందిరా మ హిళా శక్తి సంబరాలు నిర్వహిం చాలని నిర్ణయం



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 18( ప్రజాజ్యోతి ):** ఇందిరా మహిళా శక్తి సంబు రాలను ప్రభుత్వం మరో వారం రోజులపాటు పొడిగించింది. ఎమ్మెల్యేలు, జిల్లా మహిళా స మాఖ్యల విజ్ఞప్తి మేరకు సంబు రాలను ప్రభుత్వం పొడిగించింది. మంత్రుల బిజీ షెడ్యూల్ కారణంగా కొన్ని నియోజక వ ర్గాల్లో ఇందిరా మహిళా శక్తి సంబురాలు పూర్తి కాలేదు. ప్రతి నియోజకవర్గంలో ఇందిరా మ హిళా శక్తి సంబరాలు నిర్వ హించి వడ్డీ మాఫీ చెక్కులను, ప్రమాద బీమా, లోన్ బీమా చె క్కుల పంపిణీ తో పాటు, మహిళా సంఘాల నూతన వ్యా పారాలను, మహిళా సంఘాల ఆర్టీసీ అద్దె బస్సులను మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంబురాలు ఘనంగా కొనసాగు తున్నాయి. హుస్నాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కామారెడ్డి, పెద్దపల్లి, ములుగు, ఇల్లందు, భూపాలపల్లి సంబరాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈనెల 21న అచ్చంపేటలో జరిగే ఇం దిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి సీతక్క పాల్గొన నున్నా రు. పలు నియోజకవర్గాల్లో జరిగిన సంబురాల్లో మంత్రులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడు కలను తలపిస్తున్న సంబరాలు నిర్వహించారు. సంబరాల వే దికగా మహిళా శక్తిని స్వయం సహాయక బృందాలు చాటాయి.

# సర్వేలో పాల్గొన్న ఉద్యోగులకు ఐదు రోజులు సీసీఎల్ ఇవ్వాలి

### పిఆర్ టియు ఆధ్వర్యంలో వినతి పత్రం



**సిరికొండ, జూలై 18( ప్రజాజ్యోతి ):** సామాజిక–ఆర్థిక, విద్య, ఉపా ధి,రాజకీయ, కుల (ఎస్ఈఈఈపిసి) సర్వే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ లో సర్వే చేసిన ఉద్యోగులకు 5 రోజుల సిసి ఎల్ లీవ్స్ మంజూరు చేయాలని పిఆర్ టియు నాయకులు కోరారు. ఈ మేరకు పిఆర్ టియు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం సమ ర్పించారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి



కడెం, జూలై 18( ప్రజాజ్యోతి ): కడెం మండలం అంబర్ పేట్ గ్రామానికి చెందిన ఓ యు-వకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందా డు. జీవితంపై విరక్తి చెంది తీవ్ర మనస్తాపం తో యు-వకుడు కడెం ప్రాజెక్టు లోకి దూకి ఆత్మహత్య చేసుకు న్నాడనే ప్రచారం జరుగుతోంది. ఘటన కడెం మండలంలో చోటు చేసుకున్న ఈ ఘటన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అంబర్ పేట్ గ్రామానికి చెందిన పుట్ట పాక రాజు (25 )అనే యువకుడు హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తు న్నాడు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా మెసేజ్ పెట్టాడు. దీంతో అప్ర మత్తమైన కుటుంబ సభ్యులు కడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం అను మానం వచ్చి శుక్రవారం కడెం ప్రాజెక్టులో గాలింపు చర్యలు చేపట్టారు. రాజు మృతదేహం ప్రాజెక్టు లో లభ్యమైంది. రాజు మృత దేహాన్ని వెలికితీయడం తో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముక్కున్నాయి. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మి న్నంటాయి. రాజు మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. మృతి కి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత సీఐ అజయ్ వెల్లడి



**ఖానాపూర్ రూరల్ జూలై 18( ప్రజా జ్యోతి )** నేటి మొక్కలే రేపటివనాలని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలని, ఖానాపూర్ సిఐ సీహెచ్ అజయ్ అన్నారు. శుక్రవారం మండలం లోని మస్కాపూర్ గ్రామ మెట్పల్లి ప్రధాన రహదారి ప్రక్కనగల వాసవి స్కూల్ లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా చిన్నారులు వారి వారి ప్రతి పుట్టినరోజు నాడు మొక్కలు నాటాలని అన్నారు సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే అవి పెరిగి పెద్దవయి దాని ఫలితాలు అందుతాయి అన్నారు. అంతకు ముందు వన మహోత్సవం పురస్కరిం చుకొని చిన్నారులు చేసిన నాటికలతో పాటు నృత్యాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. తరగతి గదిలో నీ గ్రీన్ డే అలంకరణ ఆకట్టుకుంది. అనంతరం 150 మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాము నాయక్, ప్రిన్సిపల్ హర్ష వర్ధిని, డైరెక్టర్ పుప్పాల సాగరిక కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# జ్వాలతో విద్యార్థినిలలో ఆత్మ స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపుదల



## బాలికలు ఆకతాయిల ఆటకట్టించాలి

- విద్యార్థినిలకు రక్షణగా నిలవనున్న ఆపరేషన్ జ్వాల
- విద్యార్థినిల స్వీయ రక్షణలో ఆపరేషన్ జ్వాల కీలకపాత్ర
- విద్యార్థినిలకు ఉపయోగపడేలా కరాటే శిక్షణలు
- జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విడతలవారీగా శిక్షణ
- "ఆపరేషన్ జ్వాల"ను లాంఛనంగా ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 18 (ప్రజాజ్యోతి):** విద్యార్థినిలకు స్వీయ రక్షణ ఎంతగానో ముఖ్యమైనదని ఆ పద సమయంలో ఆదుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్ల వేళలా అందుబాటులో ఉం టుందని, దానికి మొదలే స్వీ య రక్షణ ముఖ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని పాఠశాలల మహిళా విద్యార్థిని లకు ప్రత్యేకంగా జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వా లా పేరుతో కరాటే శిక్షణ తర గతులను శుక్రవారం నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తె లిపారు. శుక్రవారం ఉదయం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల కళాశాల, పాఠశాలలో జిల్లాలో మొ ట్టమొదటిసారిగా జిల్లా పోలీ సుల ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఆపరేషన్ జ్వాల పేరుతో శి క్షణ తరగతులకు శ్రీకారం చు ట్టారు. కరాటే శిక్షణ తరగతుల ను ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు, పలు ప్రభుత్వ, ప్రై వేటు కరాటే అధ్యాపకుల సహ కారం చే శిక్షణను అందించ ను న్నట్లు తెలిపారు. ప్రతిరోజు సా యంత్రం సమయంలో ఒక గం ట సమయం మహిళా విద్యా ర్థులకు ప్రత్యేకంగా శిక్షణా తర గతులు ఉండనున్నట్లు, దీనికి సహకరించిన జిల్లా విద్యాశాఖ బృందానికి ప్రత్యేక అభినందన లు తెలియజేశారు.జ్వాలా ము ఖ్య ఉద్దేశం విద్యార్థులలో చి న్నతనం నుండి ఆత్మస్థైర్యా న్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా జిల్లా పోలీస్ యం త్రాంగం తమ వంతు ప్రయత్నా న్ని మొదలుపెట్టిందని, దీని ద్వారా మహిళా విద్యార్థుల్లో, చిన్నారులలో ఆపద సమయం లో స్వీయ రక్షణ తో తమను తాము కాపాడుకునే ధైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మ హిళలు, విద్యార్థులు,ఎలాంటి ఆపద సమయం లో నైనా ఇ లాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల నే ర్చుకున్న పద్ధతులను ఉప యోగించి తమను తాము కా పాడుకోగలుగుతారని, విద్యా ర్థుల ధైర్య సాహసాలు పెంపొం దించబడతాయని, ఆపద స మయంలో జిల్లా పోలీసు యం త్రాంగాన్ని సంప్రదించే అంత శక్తి లభిస్తుందని, మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో జి ల్లా షీ టీం బృందాలు అందు బాటులో ఉంటాయని తెలిపా రు. ఎలాంటి ఆపద సమయం లోనైనా డయల్ 100 లేదా ఆ దిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని సూచించారు. మహిళల పట్ల జరుగు నేరాల ను తగ్గించడానికి జిల్లాలో వి నూత్నంగా ఇలాంటి కార్యక్ర మాలను ప్రారంభించడం జరు గుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించ బ డుతుందని, మహిళల్లో విద్యా ర్థినిలల్లో చైతన్యం తీసుకొని వచ్చి అన్ని రంగాల్లో ముందుం డాలనే సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శి క్షణ ప్రతి ఒక్కరూ సద్వినియో గం చేసుకొని నేర్చుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థు లు ఆపరేషన్ జ్వాల ద్వారా శి క్షణ ను తీసుకోనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, జిల్లా విద్యాశాఖ అ ధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆదిలాబా ద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, క ళాశాల ప్రధానోపాధ్యాయులు, పట్టణ సీఐలు, కరాటే శిక్షణ ను అందించే ప్రైవేటు ప్రభుత్వ అధ్యాపకులు తదితరులు పా ల్గొన్నారు.









